సాక్షి శ్రీకాకుళం

బుధవారం, 14, ఫిబ్రవరి, 2024



మిద్దె పంట..

డాబాపై కూరగాయల సాగు బాగు అంటున్నారు. పట్టణాల్లో మిద్దె సేద్యం చేస్తున్నారు.

- 8లో



ఆ అర్హత లోకేష్‌కు లేదు

తనను విమర్శించే అర్హత లోకేష్‌కు లేదని ధర్మాన కృష్ణదాస్ అన్నారు. లోకేష్ విమర్శలను తిప్పికొట్టారు.

- 8లో

15న టెక్కలిలో జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 15న ఇన్‌స్పైర్ మనాక్ అవార్డ్స్ జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి కె.వెంకటేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి ఎన్.కుమారస్వామి మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు ఎంపికైన 165 ప్రాజెక్టులకు సంబంధించిన వారంతా ఈ ప్రదర్శనకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.






కానుకలకు నె'లవ్'

షాపుల్లో హార్ట్ సింబళ్లు, వాట్సాప్ స్టేటస్సుల్లో లవ్ కొటేషన్లు, ఎఫ్‌బీ రీల్స్‌లో ప్రేమ పాటలు.. ప్రేమికుల రోజు ఛాయలు అంతటా కనిపిస్తున్నాయి. వాలంటైన్స్ డే సందర్భంగా కొత్తకొత్త గిఫ్ట్‌లు దర్శనమిస్తున్నాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం





న్యూస్‌రీల్

18న జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా సీనియర్స్ పురుషుల కబడ్డీ జట్టు, సబ్–జూనియర్స్ బాలురు, బాలికల జట్ల ఎంపికలను ఈనెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మాన రామలింగంనాయుడు, సాధు శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఎంపికలను ఆదివారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పురుషులు 85 కేజీలలోపు, బాలబాలికల బరువు 55 కేజీలలోపు వయస్సు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సబ్‌జూనియర్స్ క్రీడాకారులు 2008 మార్చి 19వ తేదీ తర్వాత జన్మించి ఉండాలని వారు స్పష్టం చేశారు. ఇక్కడ ఎంపికైన జిల్లా పురుషుల జట్టును విశాఖపట్నం వేదికగా మార్చి 3 నుంచి 5వ తేదీ వరకు జరిగే ఏపీ రాష్ట్ర సీనియర్స్ పురుషుల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు, సబ్‌జూనియర్స్ బాలబాలికల జట్లను ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు గుంటూరు జిల్లా సత్తినపల్లి వేదికగా జరిగే ఏపీ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పంపిస్తామని రామలింగంనాయుడు, సాధు శ్రీను పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 94419 14214 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మంత్రిని కలిసిన జిల్లా దేవదాయ శాఖాధికారి



మంత్రితో దేవదాయశాఖాధికారి

శ్రీకాకుళం రూరల్: రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జిల్లా దేవదాయ శాఖాధికారి బీఆర్‌వీవీ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి పొంది జిల్లా దేవదాయ శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

'మెరుగైన వైద్య సేవలు అందించాలి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. జిల్లాలో అందుతున్న వైద్య సేవలు, నెలవారీ లక్ష్యాలు, ప్రగతి తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సేవలు, వెల్ నెస్ కేంద్రాలు, 104, 108 పనితీరుపై సంబంధిత వైద్యాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గ్రామ స్థాయి నుంచి వైద్య సేవలందించే ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం, అలాగే ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ గురించి తెలుసుకున్నారు. అసంక్రమిత వ్యాధుల సర్వే, ఆయుష్మాన్ భారత్ సర్వే, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది సంఖ్య, ఖాళీల వివరాలు అడిగారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, మాతా శిశు మరణాల నివారణలో భాగంగా ప్రసవాలన్నీ ప్రభుత్వాస్పత్రుల్లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తమ పరిధిలోని గర్భిణులకు స్కానింగ్, గైనకాలజిస్ట్ వైద్య సేవలను ఉచితంగా అందించాలన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా అందించే వైద్య సదుపాయాలను మరింత మంది సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.మీనాక్షి, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాదరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సీపీ శ్రీదేవి, డీపీఎంఓ వెంకటలక్ష్మి, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ప్రకాశరావు, మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ విక్రాంత్



కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ విక్రాంత్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్‌ను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను సత్కరించి పూల బొకేను అందజేశారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చ జరిగింది.

● కనిపించని జనం

వినిపించని శంఖారావం



- లోకేష్ శంఖారావానికి స్పందన కరువు
- జనం రాకపోవడంతో టీడీపీ క్యాడర్‌లో నిరాశ
- తమ నేతలను పట్టించుకోకపోవడంతో జనసైనికులు ఫైర్



ఇచ్ఛాపురంలో దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలు (ఫైల్)

శ్రీకాకుళం, సాక్షి ప్రతినిధి: టీడీపీ శంఖారావం కాస్తా నిరాశారావమైపోయింది. పస లేని విమర్శలు, పదును లేని ప్రసంగాలు, అర్థంపర్థం లేని బెదిరింపులతో లోకేష్ యాత్ర జిల్లాలో అభాసుపాలైంది. ఇదివరకు ఆయనే 400 రోజులు పాదయాత్ర అంటూ ప్రకటించి జిల్లాలో మాత్రం అడుగు పెట్టలేదు. శంఖారావమైనా చేస్తున్నారులే అనుకుంటే.. ఈ కార్యక్రమాన్ని కూడా తుస్సుమనిపించారు. భారీ సెట్టింగులతో శంఖారావం సభలు ఏర్పాటు చేసినప్పటికీ జనాల్లో స్పందన కరువవ్వడంతో దాదాపుగా అన్ని చోట్ల అట్టర్‌ఫ్లాప్ షో అయ్యింది. ఇచ్ఛాపురంలో మొదలుకుని పలాస, టెక్కలి, నరసన్నపేట, శ్రీకాకుళం, పాతపట్నం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో ఎక్కడ చూసినా ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సొంత నియోజకవర్గం టెక్కలిలో కూడా కనీసంగా మూడు వేలకు మించి జనం కనిపించలేదంటే మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీంతో ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ఆశావహులను లోకేష్ కాస్తా మందలించినట్లుగా తెలుస్తోంది. ఇలా అయితే ఏం గెలుస్తామంటూ అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుగు తమ్ముళ్లు గుసగుసలాడుతున్నారు.

పట్టించుకోని వైనం..

టీడీపీకి జవసత్వాలు నింపుతుందని ఆశించిన లోకేష్ శంఖారావం.. కీలక పరిస్థితులపై ఏ మాత్రం పట్టించుకోకపోవడం చర్చనీయాంశమైంది. అపాయింట్‌మెంట్ కోరిన నాయకులను కూడా లోకేష్ కలవకపోవడం ఆశ్చర్యం కలిగించింది. జిల్లాలో కళింగకోమటి సంఘం ప్రతినిధులు తమ ప్రతినిధులను పార్టీలో చేర్చుకోవడంతో పాటు తమ సమస్యలను చెప్పుకునేందుకు వేచి చూసినప్పటికీ నిరాశే మిగిలింది. అలాగే పలువురు తమ వ్యక్తిగత సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడంపై పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీలో టిక్కెట్టు ఆశిస్తున్న గొండు శంకర్ లక్షలాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఆయన్ను కనీసం స్టేజి మీద మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై కూడా శంకర్ వర్గం మండిపడుతోంది.

వాపును బలుపుగా..

లోకేష్ శంఖారావం అట్టర్‌ఫ్లాప్ అయినప్పటికీ టీడీపీ నేతలు మాత్రం అదంతా సూపర్ హిట్ అంటూ ప్రచారాలకు దిగుతున్నారు. పచ్చమీడియా వర్గాలతో అనుకూల ప్రచారాలు చేయిస్తున్నారు. వాపును బలుపుగా భావిస్తున్నారు. ఎంపీ రామ్మోహన్నాయుడు, ఎమ్మెల్యేలు అచ్చెన్న, అశోక్‌తో పాటు మాజీలు కూన రవి, గుండ లక్ష్మీదేవి, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, గౌతు శివాజీ, కలమట వెంకటరమణ తదితర నేతలంతా బయటకు చెప్పకపోయినా..లోలోపల అంతర్మథనం చెందుతున్నారు. అయితే లోకేష్ దగ్గర మార్కులు కొట్టేసేందుకు కొందరు నేతలు ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్‌మీడియాలో ఇదంతా బలమే అనేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు అయితే ఏకంగా తన ప్రసంగాల్లోనే లోకేష్‌ను ఆకాశానికెత్తేయడంతో పెద్ద చర్చే సాగింది. జిల్లాకు గత పదేళ్లుగా తాను ఏం చేశానో చెప్పలేక వచ్చే ఎన్నికల్లో ఏదేదో చేస్తామంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఉద్దానం కోసం సీఎం వైఎస్ జగన్ శాశ్వత పరిష్కారాలు చూపిస్తుంటే దానిపై విమర్శలు చేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. లోకేష్ పర్యటనలో జన స్పందన తేలిపోవడంతో జోష్ లేని లోకేష్.. తీవ్ర నిరాశతోనే పొరుగు జిల్లాల్లో పర్యటిస్తున్నారు.

నిరాశలో జన సైనికులు

జిల్లాలో లోకేష్ శంఖారావం పేరిట పర్యటిస్తున్నాడని తెలిసి తెలుగు తమ్ముళ్లతో పాటు జనసైనికులు కూడా పొత్తు ధర్మం ప్రకారం ఉత్సాహంగా పాల్గొనే ప్రయత్నం చేశారు. ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు జనసేన పార్టీ నేతలకు పెద్దగా ఎక్కడా పట్టించుకోకపోవడంతో జనసైనికులు పూర్తి నిరాశలో పడ్డారు. వేదికపై జనసేన తరపున టిక్కెట్టు ఆశిస్తున్న ఇచ్ఛాపురం, పాతపట్నం, ఆమదాలవలస, ఎచ్చెర్ల తదితర చోట్ల పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వేలాది రూపాయలు ఖర్చు చేసి ఫ్లెక్సీలు వేయించి ఏర్పాట్లు చేయించిన వారికి నిరాశే మిగిలింది. కనీసం పొత్తు ధర్మాన్ని కూడా పాటించకపోవడంతో ఇలాంటివారితోనా మా పవన్ చేతులు కలిపాడంటూ నిట్టూర్పుతో వెనుదిరిగారు.

లోకేష్.. ఆరోపణలు నిరూపించగలరా?



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దమ్ము, ధైర్యం ఉంటే మాట్లాడిన మాటలు నిరూపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సవాల్ విసిరారు. ఆమె మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కలమట వెంకటరమణ రాసిన స్క్రిప్ట లేకపోవడంతో పవన్ కళ్యాణ్ బంటులు రాసిన స్క్రిప్టనే లోకేష్ చదివారని ఎద్దేవా చేశారు. అవినీతి ఆరో పణలు చేయడం కాదని, దమ్ము, ధైర్యం ఉంటే నిరూపించాలన్నారు. లోకేష్ మతి భ్రమించి మా ట్లాడుతున్నాడని, లోకేష్‌ను హైదరాబాద్ ఎర్రగెడ్డ మెంటల్ ఆస్పత్రిలో జాయిన్ చేయాలని అన్నా రు. 2014–19 కాలంలో అవినీతి అక్రమాలు జరిగినందు వల్లే మిమ్మల్ని జనం తరిమికొట్టారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ వైఎస్ జగన్ భిక్షతో గెలిచి టీడీపీలోకి జంప్ అయ్యారని, చంద్రబాబే కొనుగోలు చేశార ని గుర్తు చేశారు. కలమట, ఎంపీ రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రి అచ్చెన్నాయుడు, చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీల పేరు తో, ప్రజలను హింస పెట్టారని గుర్తు చేశారు. అందుకే ప్రజలు మీకు బుద్ధి చెప్పారని అన్నారు. కలమట అక్రమ వ్యాపారాల్లో రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడుకు కూడా వాటాలు ఉన్నాయన్నారు. జగనన్న రాజ్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలు చక్కగా అందిస్తున్నామని చెప్పారు. కాగువాడ–రొమదల మధ్య మహేంద్రతనయ నదిపై వంతెన మా హయాంలో జరిగితే ఎంపీ తన ఖాతాలో వేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరావు, పార్టీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంఎస్ఎం రాష్ట్ర డైరెక్టర్ వై.వెంకటరమణ, పార్టీ వీవర్స్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, నాయకులు బి.నారాయణమూర్తి, గేదెల సూర్యం, పసుకు మోహన్ పాల్గొన్నారు.

సవరమాళువ పాఠశాల పరిశీలన



పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో చర్చిస్తున్న బృందం సభ్యులు

సారవకోట: మండలంలోని సవర మాళువ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ప్రత్యేక బృందం సందర్శించింది. సపోర్టింగ్ ఆంధ్రా లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల్ట్) కార్యక్రమంలో భాగంగా 40 ఫౌండేషనల్ పాఠశాలలను ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ పాఠశాలను సందర్శించినట్లు బృందం సభ్యులు రణస్థలం సీడీపీఓ ఝాన్సీ తెలిపారు. ఈ ఫౌండేషనల్ పాఠశాలలో అంగన్‌వాడీతో పాటు 1,2వ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు, దాని కోసం కొత్తూరు మండలంలోని ఆకుల తంపర, హిరమండలం మండలంలోని బొమ్మిడి, సారవకోట మండలంలోని సవర మాళువ ప్రాథమిక పాఠశాలలను సందర్శించినట్లు ఆమె తెలిపారు. ఆమెతో పాటు ప్రథమ్ ప్రొగ్రాం మేనేజర్ పి.వెంకటేష్, జిల్లా కో ఆర్డినేటర్ అశోక్, సారవకోట సీడీపీఓ హెచ్‌కే కామాక్షి, సూపర్‌వైజర్ సుమలత, పాఠశాల హెచ్ఎం గోవిందరావు, మనోహర్ ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సిక్కోలు సత్తా



కె.ఉపేంద్ర



జి.చైతన్య



ఎ.ప్రశాంత్



ఎస్.స్రవంతి



సాయికుమార్



సాయి లోకేష్



సాయి సాత్విక్



సాయి ప్రణీత్



భావన



పి.పవన్‌సాయి



ఎస్.ధీరజ్



తమ్మినాన అమృత



కె.జశ్వంత్



బి.హితేష్



ఎస్.కిరణ్‌రాజ్



బి.వంశీ

శ్రీకాకుళం న్యూకాలనీ: జేఈఈ మెయిన్స్‌లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. చక్కటి పర్సంటైల్ సాధించి అడ్వాన్స్‌కు అర్హత సాధించారు.

శ్రీకాకుళంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానానికి అనుకుని సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ వేదికగా కొనసాగుతున్న ఐఐటీ సూపర్ 60 బ్యాచ్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మెరిశారు. మొత్తం 30 మంది విద్యార్థులకుగాను 20 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారు. రాష్ట్రంలో గల గిరిజన విద్యాసంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కొత్తూరు ఉపేంద్ర 88.98 పర్సంటైల్‌తో టాపర్‌గా నిలవగా.. గేదెల చైతన్య 87.14శాతం, అరిక ప్రశాంత్ 83.96, సవర స్రవంతి 78.07, బిడ్డిక ఫ్రాన్సిస్ 75.79, సవర అభి 71.50 సాధించారు. వీరిని ఐటీడీఏ పీఓ కల్పనా కుమారి, ప్రిన్సిపాల్ బెండి మురళీబాబు అభినందించారు. వీరిని తీర్చిదిద్దుతున్న ఫ్యాకల్టీ బి.కిరణ్‌కుమార్, కె.వి.కె శ్రీకాంత్, వై.వి.వసంతకుమార్, బి.ప్రభాకర్‌రావు, వైటీసి కేర్‌టేకర్ కె.శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.రాంబాబు, సిబ్బందిని పీఓ అభినందించారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆమదాలవలస సమీపంలోని గేదెలవానిపేటకు చెందిన పసగాడ పవన్ సాయి 99.77 పర్సంటైల్‌తో రాణించాడు. విద్యార్థి తల్లిదండ్రులు పసగాడ అప్పలరాజు, శారద. తండ్రి టైలర్‌గా పనిచేస్తున్నారు. అలాగే జిల్లా నుంచి శాలిహుండం ధీరజ్ 99.68 శాతం పర్సంటైల్, బి.స్వర్ణశ్రీ 99.35 శాతం, కోండ్రు జశ్వంత్ 99.34 శాతం, బాడాన హితేష్ 99.29 శాతం, సంపతిరావు కిరణ్‌రాజ్ 99.23, బలుడు వంశీ 99.14 శాతం పర్సంటల్‌తో అడ్వాన్స్‌కు అర్హత సాధించారు. వీరంతా శ్రీకాకుళంలోని శ్రీచైతన్యలోనే చదువుతున్నారు. అలాగే నగరంలోని కాకినాడ ఆదిత్యకు చెందిన బి.స్వర్ణశ్రీ 99.35 పర్సంటైల్, ఎం.ప్రవల్లిక 99.26 శాతం పర్సంటైల్‌తో రాణించారు.

- **శ్రీకాకుళం రూరల్:** రాగోలు ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్న ఎస్ఎస్‌వీఎం భావన 99.9 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఈ విద్యార్థిని నారాయణ జూనియర్ కాలేజీలో చదువుతోంది. తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.
- **సంతబొమ్మాళి:** సంతబొమ్మాళి పంచాయతీ అంట్లవరం గ్రామానికి చెందిన కుప్పల సాయి కుమార్ 99.57 పర్సంటైల్ సాధించాడు. తల్లిదండ్రులు కప్పమల్లేసు, లక్ష్మి హైదరాబాద్‌లో భవన నిర్మాణ రంగంలో కూలీలుగా పని చేస్తున్నారు.
- **నరసన్నపేట:** మేజరు పంచాయతీ నరసన్నపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులతో పాటు మాకివలసకు మరో విద్యార్థి జేఈఈ మెయిన్స్‌లో మంచి మార్కులు పొందారు. మాకివలసకు చెందిన పంగ వెంకట సాయి లోకేష్ 99.92 పాయింట్లు పొందాడు. లోకేష్ తల్లిదండ్రులు పంగ అప్పలనాయుడు, జానకీ దేవిలు టీచర్లు. నరసన్నపేట పసార వీధికి చెందిన నక్కిన సాయి సాత్విక్ 99.64 పాయింట్లు సాధించాడు. తల్లి మీనా కుమారి గృహిణి కాగా తండ్రి నక్కిన రఘునాథరావు టైలర్. నరసన్నపేట శ్రీరామనగర్‌కు చెందిన నక్కిన సాయి ప్రణీత్ 99.26 పాయింట్లు పొందగా తల్లిదండ్రులు కర్రి గిరిజా లక్ష్మి, నక్కిన ఉమామహేశ్వరరావు టీచర్లు. ఇందులో నక్కిన రఘునాథరావు, ఉమామహేశ్వరరావులు అన్నదమ్ములు.
- **కాశీబుగ్గ:** పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన తమ్మినాన అమృత జేఈఈ మెయిన్స్‌లో 99.27 మార్కులతో రాణించింది. స్వగ్రామం వజ్రపుకొత్తూరు మండలం మహాదేవపురం కాగా పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో నివాసం ఉంటున్నారు. తల్లిదండ్రులు వేదవతి, రామకృష్ణ ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు.
- **కవిటి:** బల్లిపుట్టుగకు చెందిన మార్పు సాయి స్ఫూర్తి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తాచాటింది. సాయిస్ఫూర్తి తల్లిదండ్రులు మార్పు వెంకటేష్, బిందుమాధవిలది రైతు కుటుంబం. ఈమె మెయిన్స్ ఫలితాల్లో 97.08 పర్సంటైల్ సాధించింది. విశాఖలో ఇంటర్ చదువుతోంది.



సాయిస్ఫూర్తితో తల్లిదండ్రులు వెంకటేష్, హిమబిందు

- **టెక్కలి:** జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో టెక్కలికి చెందిన కవలలు దోకి విమలేష్, కమలేష్ ఉత్తమ ర్యాంకులు సాధించారు. పట్టణానికి చెందిన దోకి సురేష్, భవానీ దంపతులకు చెందిన వీరిద్దరూ విశాఖపట్టణంలో ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నారు. మెయిన్స్ ఫలితాల్లో కమలేష్ 99.2 పాయింట్లు సాధించగా, విమలేష్ 98.7 పాయింట్లు సాధించారు.



తల్లిదండ్రులు దోకి సురేష్, భవానీలతో విమలేష్, కమలేష్

జంబ్లింగ్ పద్ధతిలో మూల్యాంకనం

ఎచ్చెర్ల క్యాంపస్: బీఆర్ఏయూ పరిధిలోని డిగ్రీ మూడో సెమిస్టర్ జవాబు పత్రాల మూల్యాంకనం మంగళవారం ఆరు కేంద్రాల్లో ప్రారంభమైంది. జవాబు పత్రాలను జంబ్లింగ్ పద్ధతిలో దిద్దుతున్నారు. శ్రీకాకుళం ప్ర భుత్వ పురు షుల డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాల, నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం రూరల్ మునసబ్ పేట గాయత్రి ప్రైవేట్ డిగ్రీ కళాశాల, జీసీఎస్ఆర్ రాజాం ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో మూల్యాంకన శిబిరాలు నిర్వహిస్తున్నారు. 21వ తేదీ వరకు మూల్యాంకనం జరుగుతుంది. నెలాఖరుకు ఫలితాలు విడుదల చేయనున్నారు.

వచ్చామా.. వెళ్లామా అన్నట్లు..

- పాతపట్నంలో అభాసుపాలైన శంఖారావం
- రెండు వర్గాలుగా విడిపోయిన టీడీపీ
- అభ్యర్థి ప్రకటన లేకపోవడంతో నిరుత్సాహంలో కార్యకర్తలు



ప్రసంగం మధ్యలో సభ నుంచి వెళ్లిపోతున్న జనం

ఎల్.ఎన్.పేట/పాతపట్నం/మెళియాపుట్టి: పాతపట్నంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం నిర్వహించిన శంఖారావం బహిరంగ సభ వచ్చామా.. వెళ్లామా అన్నట్లు సాగింది. గత సభల్లో చేసిన ప్రసంగాన్నే లోకేష్ మళ్లీ కొనసాగించడంతో జనం విసిగిపోయారు. ఎక్కువ కేసులు నమోదైన పార్టీ నాయకునికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. చంద్రబాబుపై ఈ ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేసి జైల్లో వేసిందని ఆరోపించారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో అవినీతికి పాల్పడిన వారిని విడిచి పెట్టేది లేదని, అందరి పేర్లు ఎర్ర బుక్కులో రాస్తున్నారని అన్నారు. అయితే సభ జరుగుతుండగానే జనం బయటకు వెళ్లిపోయారు. సభ మధ్యలో ఖాళీ కుర్చీలు కనిపించాయి. సమావేశం ముగింపు సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిజ్ఞ చేస్తున్న సమయంలో సభంతా ఖాళీ అయిపోయింది. సభ ముందు వరుసలో ఉన్న ముఖ్యనాయకులే మిగిలిపోయారు. పాతపట్నం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కలమట, సామాజిక వేత్త ఎంజీఆర్ ఇప్పటికే రెండు వర్గాలుగా విడిపోయారు. లోకేష్ సభలో రెండు వర్గాల వారు వారి బలాబాలాలను నిరూపించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే కలమట వ్యవహరిస్తున్నారు. ఆశావహులుగా ఎంజీఆర్ పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం జరిగిన లోకేష్ సభా వేదిక పైకి ఎంజీఆర్‌ను రానీయకుండా అడ్డుకునేందుకు కలమట గట్టి ప్రయత్నాలు చేశారు. అయితే ఎంజీఆర్‌ను లోకేష్ సభా వేదిక పైకి పిలవటంతో పాతపట్నంలో రెండు వర్గాలు బలంగా పోటీ పడుతున్నాయని స్పష్టమైపోయింది. పాతపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థి పేరు ప్రకటిస్తారని ఆశించారు. అయితే టీడీపీ, జనసేన నాయకులు అభ్యర్థిని ప్రకటిస్తారని చెప్పడం.. జనసేన పేరు కలపడంతో టీడీపీకి చెందిన నాయకులంతా నిరాశకు లోనయ్యారు.

క్లుప్తంగా

15న శ్రీ శివానీలో జాబ్‌మేళా

ఎచ్చెర్ల క్యాంపస్‌: చిలకపాలెంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్‌ కాలేజ్‌లో ఈ నెల 15వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ వై.శ్రీనివాసరావు తెలిపారు. కళాశాలలో మంగళవారం వివరాలు వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్‌ స్కిల్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ ఆధ్వ ర్యంలో ఈ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 9.30 గంటల నుంచి ఇంట ర్వ్యూలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు స్కిల్‌యూనివర్స్‌.ఏపీఎ స్‌ఎస్‌డీసీ.ఇన్‌ వెబ్‌సైట్‌లో రిజిస్టర్‌ చేసుకో వాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉత్త రాంధ్ర జిల్లాల్లో నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పారు. 10వ తరగతి, ఇంటర్మీడియెట్‌, డిగ్రీ, పీజీ, ఎంబీఏ, బి.ఫార్మసీ, ఎంఫార్మసీ పూర్తయ్యి 18 ఏళ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. యువత అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

నేషనల్‌ అథ్లెటిక్‌ మీట్‌కు సత్యవరం విద్యార్థి


విద్యార్థి హరీష్‌కు ఆర్థిక సాయం చేస్తున్న ఉపాధ్యాయ బృందం

నరసన్నపేట: నేషనల్‌ అథ్లెటిక్స్‌ మీట్‌కు నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హరీష్‌ ఎంపికయ్యాడు. విద్యార్థి మంగళవారం పయనమయ్యాడు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ నెల 16 నుంచి 18 వరకూ నేషనల్‌ ఇంటర్‌ డిస్ట్రిక్ట్‌ జూని యర్‌ అథ్లెటిక్‌ మీట్‌ నిర్వహిస్తున్నారు. ఇం దులో హరీష్‌ 60 మీటర్ల రన్నింగ్‌ లాంగ్‌జంప్‌ విభాగంలో పాల్గొననున్నాడు. స్కూల్‌ టీచర్లు ప్రయాణ ఖర్చుల కోసం సాయం అందజేశా రు. ఈ సందర్భంగా ఎంఈఓలు దాలినాయు డు, శాంతారావు, హెచ్‌ఎం వకులా రత్నమాల, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

‘లోకేష్‌ శంఖారావం అట్టర్‌ఫ్లాప్‌’


చింతాడ రవికుమార్‌

ఆమదాలవలస: ఆమదాల వలసలో నారా లోకేష్‌ చేపట్టిన శంఖారావం కార్య క్రమం అట్టర్‌ ఫ్లాప్‌గా మారిందని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్‌ ఇన్‌చార్జి చింతాడ రవికు మార్‌ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో నిర్వహించిన శంఖారావానికి ప్రజ లు ఎవరూ రాకపోవడంతో పూర్తిగా విఫలమైం దని, వచ్చిన ఆ కాస్త జనం లోకేష్‌ మాట్లాడు తుండగా వెళ్లిపోయారని పేర్కొన్నారు. రాష్ట్రం లో టీడీపీని ప్రజలు ఎంతగా ఛీత్కరించుకుం టున్నారో తెలియజెప్పేందుకు ఆమదాలవల సలో జరిగిన నిన్నటి శంఖారావం కార్యక్ర మమే ఒక చక్కని ఉదాహరణ అని తెలిపారు. టీడీపీకి లోకేష్‌ ఒక ఐరన్‌ లెగ్‌ అని, లోకేష్‌ని ఎల్లో మీడియా ఎంత జాకీలెత్తి లేపినా ప్రజల్లో ఆదరణ లభించడం లేదని విమర్శించారు. లోకేష్‌కు అంత ఛరిష్మా లేదని చంద్రబాబుకు ఎప్పుడో తెలుసునని, అందుకే ఈ పొత్తుల పాట పాడుతున్నాడని విమర్శించారు.

అనధికార ఇసుక తవ్వకాలు వద్దు


ఇసుక ర్యాంపు వద్ద అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్‌ డాక్టర్‌ మనజీర్‌ జిలానీ సమూన్‌

నరసన్నపేట: వంశధార నదిలో అనధికారికం గా ఇసుక తవ్వకాలు చేయవద్దని, నిఘా పెం చాలని కలెక్టర్‌ డాక్టర్‌ మనజీర్‌ జిలానీ సమూన్‌ అన్నారు. మండలం గోపాలపెంట వద్ద వంశ ధారలో గతంలో నిర్వహించిన ఇసుక ర్యాం పును ఆయన మంగళవారం పరిశీలించారు. నేషనల్‌ గ్రీన్‌ ట్రిబ్యునల్‌ వారి ఫిర్యాదు మేరకు పరిశీలన జరిగింది. అనుమతి లేనిదే ఇసుక త రలకుండా తగిన చర్యలు తీసుకోవాలని మైన్స్‌ అధికారులకు సూచించారు. మండలంలో ఎక్కడెక్కడ ఇసుక ర్యాంపులు ఉన్నాయనేది మైన్స్‌ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీఓ రంగయ్య, తహసీల్దార్‌ కనకారావు, ఎంపీడీఓ రామకృష్ణ ఉన్నారు.

ఏఎస్‌ఐ కుటుంబానికి రూ. 75 వేలు అందజేత


ఏఎస్‌ఐ బెన్నయ్య కుమారులకు రూ. 75 వేల చెక్కును అందజేస్తున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్‌ : విధి నిర్వహణలో అనారో గ్యంతో మరణించిన ఆర్మ్‌డ్‌ రిజర్వ్‌ ఏఎస్‌ఐ బెన్నయ్య కుటుంబానికి రూ.75 వేల చెక్కును ఎస్పీ జీఆర్‌ రాధిక మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ప్రభుత్వం నుం చి మంజూరైన ఫ్లాగ్‌ఫండ్‌ రూ. 25 వేలు, విడో ఫండ్‌ రూ. 50 వేలు మొత్తంగా కలిపి ఈ చెక్కు లను ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ బెన్నయ్య అనారోగ్యంతో మరణించ డం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా జిల్లా పోలీసు శాఖ అండగా నిలుస్తుందని, వారికి రావాల్సిన ఇతర ప్రయోజనా లు సకాలంలో అందేలా చేస్తామని తెలిపారు.

మిద్దె పంట.. ఖర్చులు ఆదా అంట!


- డాబాపైనే కూరగాయల సాగు
- వాట్సాప్‌ వేదికగా సాగుకు సలహాలు సూచనలు


డాబాపైన కూరగాయల సాగు

శ్రీకాకుళం డెస్క్‌: ఉదయం లేస్తూనే ఇంట్లో ఈ రోజు ఏం కూర చేయాలి.. బజారుకెళ్లి ఏం తేవాలి? అన్న ఆలోచనతో దాదాపు అన్ని కుటుంబాలు సత మతమవుతుంటాయి. తీరా బజారుకు వెళ్లాక ధరలు చూసి దడ పట్టుకుంటుంది. ఏం కొనేట్టు లేదు.. ఏం తినేట్టు లేదు.. అన్న నిస్సత్తువ ఆవహిస్తుంది. పైగా మార్కెట్లో లభించేవన్నీ రసాయన ఎరువులతో పండించే.. ఆరోగ్యానికి హాని చేసేవే. ఈ ధరల మంట.. ఈ రసాయనాలు బాధ తప్పించే తరుణోపాయమే మిద్దె పంటల సాగు. కూరగాయలు పండించడానికి వ్యవసాయ భూమే ఉండనక్కర్లేదు.. మన ఇంటి మేడపై ఉన్న ఖాళీ స్థలంలోనే ఎంచక్కా కూరగాయలు పండించుకోవచ్చు. వాటినే ఇంట్లో వం టలకు వాడుతూ డబ్బు, ఆరోగ్యం ఆదా చేసుకోవచ్చు. బాగానే ఉంది.. కానీ వీటిని పండించడం ఎలా? అంటారా.. ఆ విషయంలో మార్గ దర్శనం చేసేందుకు సిటీ ఆఫ్‌ టెర్రస్‌ గార్డెన్స్‌ (సీటీజీ) గ్రూప్‌ ఉండనే ఉంది. వాట్సాప్‌ గ్రూప్‌ ద్వారానే ఈ సంస్థ స్వచ్ఛందంగా మిద్దె పంటలు పండించే వారికి సలహాలు, సూచనలు అంది స్తోంది. మరింకెందుకు ఆలస్యం.. ఈ సంస్థ సేవలేమిటో తెలుసుకుని.. మనమూ మిద్దె పంటలు పండిద్దాం రండి.


డ్రాగన్‌ ఫ్రూట్‌


మొక్కజొన్న కుండీలో


చెర్రీ ఫ్రూట్‌


పండించిన పసుపు


గోలెంలో చెరకు

ఏమిటీ సీటీజీ..

మనం తినే కూరగాయలను, పండ్లను మనమే డాబాలపై ఎలా పండించుకోవాలనే వివరించాలనే ఉద్దేశంతో ఏర్పడిందే సిటీ ఆఫ్‌ టెర్రస్‌ గార్డెన్స్‌(సీటీ జీ) వాట్సాప్‌ గ్రూప్‌. ఈ గ్రూప్‌ను హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస హరకార్‌, సరోజలు ప్రారంభిం చారు. మన రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఔత్సాహికులను గ్రూప్‌ అడ్మిన్‌గా నియమించారు. వాట్సప్‌ వేదికగా దేశవ్యాప్తంగా చాప్టర్ల వారీగా సభ్యులున్నారు. సుమారు 40 వేల మంది ఔత్సాహికులు ఆయా గ్రూపులలో యాక్టి వ్‌గా ఉంటూ గార్డెనింగ్‌లో తమ అనుభవాలను తెలి యజేస్తుంటారు.

ఏం నేర్పుతారు...

- సీటీజీ వాట్సాప్‌ గ్రూప్‌లలో డాబాలపై కూరగా యలు, పండ్లు, పూల మొక్కలు పెంచడానికి అనువైన సలహాలు, సూచనలు ఇస్తారు.
- అవసరమైతే విత్తనాలను వీరే అందిస్తారు.
- మొక్కల పెంపకంలో సమస్యలు ఎదురైతే వీడియో కాల్‌, ఫొటోల రూపంలో పరిశీలించి నివారణకు మార్గాలు సూచిస్తారు.
- గ్రూప్‌లో నిత్యం సభ్యులు అందుబాటులో ఉం టారు.

మీరు చేరాలంటే..

మన జిల్లా సీటీజీ వాట్సప్‌ గ్రూప్‌నకు శ్రీకాకుళం నగరం బ్యాంకర్స్‌ కాలనీలో నివాసం ఉంటున్న పేర్ల అనురాధ అడ్మిన్‌గా ఉన్నారు. పలాస, టెక్కలి, పర్లాకిమిడి, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం ప్రాంతాల నుంచి సుమారు 100 మంది వరకు గ్రూప్‌లో సభ్యులుగా చేరారు. మీరూ ఈ గ్రూప్‌లో చేరాలం టే 95503 45705 నంబరుకు ఫోన్‌ చేసి మీ ఆసక్తిని వివరిస్తే చాలు. గ్రూప్‌లో యాడ్‌ చేస్తారు.

ఓర్పు, ఆసక్తి కావాలి..



నేను ‘సాక్షి’ ఇంటి పంట సభ్యురాలి ని. 20 ఏళ్లుగా మొక్కలు పెం చుతున్నాను. మా డాబాపై 8 ఏళ్ల నుంచి కూరగాయలు సాగు చేస్తున్నా. నా భర్త నరేష్‌ సహకారంతో ఇంట్లో ఉన్న రెం డస్తులతో పాటుగా కిందన కూడా కూరగాయలు, పూల మొక్కలతోపాటు ఔషధ, పండ్ల మొక్కలు కూడా పెంచు తున్నా. నేను రెండేళ్ల క్రితం సీటీజీ గ్రూప్‌ లో చేరా. సీటీజీలో చేరిన తరువాత నేను ఇక్కడ ఒక గ్రూపు తయారు చేశాను. వీలైనంత ఎక్కువ మందిని చేర్పించి వారివారి కూరగాయలు వారే పెంచు కునే విధంగా చేయడమే మా లక్ష్యం. ఏడాదిలో ఒక చక్కనైన ప్రణాళిక ప్రకారం కూరగాయ లు సాగు చేస్తే చాలు. ఇంటి అవసరాలు ఒడ్డెక్కుతాయి. డాబాలపై కూరగా యల పెంపకం చేద్దామనుకునే వారికి ఓపిక, ఓర్పు, ఆసక్తి ఉండాలి.

- జూన్‌ నుంచి ఆగస్టు వరకు ఎక్కువగా లభ్యమయ్యే బెండ, బీన్సు, కాకర, వంకా యలు, ఆకుకూరలు వంటివి పం డిస్తున్నా.
- సెప్టెంబరు నుంచి డిసెంబర్‌ వరకు బర బట్టి, దోస, గుమ్మడి, చిక్కుళ్లు, బచ్చలి వం టివి సాగు చేస్తున్నా.
- డాబాపైనే ఎత్తుగా ఉండే కుండీలు ఏర్పాటు చేశా. వాటిలో తగినంత మట్టి పోశా. రోజులో కొంత సమయం కేటాయిస్తా.
- సత్యసాయి అన్న పూర్ణ అన్నదాన పథకం కోసం నగరం లోని రిమ్స్‌ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో కూరగాయల మొక్కలు వేసి పెంచాను. నా సేవలకు కేఎల్‌ యూనివర్సిటీ, ఏరువాక ఫెడరేషన్‌ వారు బెస్టు టెర్రస్‌ గార్డినర్‌గా 2019లో అవార్డు అందించి గౌరవించారు.

–పేర్ల అనురాధ

పూలమొక్కలంటే ఇష్టం



పూల మొక్కలు పెంచడం అంటే చాలా ఇష్టం. సీటీ జీలో చేరాను. మొక్కలు, కూరగాయల పెంపకంపై మరింత ఆసక్తి పెంచు కున్నా.

–టి.గిరిజా పద్మజ, పర్లాఖిముడి, ఒడిశా

మొక్కల పెంపకం సరదా..



నాకు చిన్నతనం నుంచి మొక్కలు పెంపకం సరదా. నేను డిగ్రీ చదువుతున్నా. మొక్కలే నా నేస్తాలు. గ్రూప్‌లో మంచి సలహాలు అందిస్తున్నారు. ప్రస్తుతం పూల మొక్కలతో పాటు కూరగాయలు, ఆకు కూరలు పెంచుతున్నా.

– బుగత కోమలి, ఇచ్ఛాపురం

మా ఫ్రెండ్‌ చెప్పారు..



నాకు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. వైజాగ్‌లో ఉన్న నా స్నేహితురాలు ఈ గ్రూప్‌ కోసం చెప్పారు. అరుదైన ఎన్నో రకాల మొక్కల్ని పెంచుతున్నాను. 50 కుండీలలో మొదలు పెట్టా.. ప్రస్తుతం వాటి సంఖ్య 100 దాటింది.

– అన్నపూర్ణ, అడ్వకేట్‌, సింగుపురం

సేంద్రియ పద్ధతిలో..



ఎరువులు, పురుగు మందుల అవసరం లేకుండా సేంద్రియ పద్ధతిలో కూరగాయలు ఇతర మొక్కల పెంపకాన్ని సీటీజీ గ్రూప్‌ ద్వారా నేర్చు కున్నా. గ్రూప్‌ సభ్యుల ద్వారా అవసరమైన మొక్క ల్ని కూడా తెచ్చుకుంటున్నా.

– తంగుడు సాయిరాం, అడ్వకేట్‌, శ్రీకాకుళం

మెలకువలు నేర్చుకున్నా..



మొక్కలంటే నాకు పంచ ప్రాణాలు. మా డాబాపై మొక్కలను పెంచుతున్నాను. ఈ గ్రూపులో చేరిన తరువాత మొక్కల పెంపకంలో మెలకువలు తెలుసుకున్నాను. కొత్తరకాల మొక్కలు ఎక్కడ ఉన్నా వాటిని సేకరించి పెంచుతు న్నాను.

– విజయగౌరి, బ్యాంకర్స్‌ కాలనీ

నన్ను విమర్శించే అర్హత లోకేష్‌కు లేదు

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌


గొర్రిబంద ఆర్‌బీకే ఆవరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌

సారవకోట: తనను విమర్శించే అర్హత నారా లోకే ష్‌కు లేదని వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌ అన్నారు. ఆయన మంగళవారం అంగూ రు, గొర్రిబంద, చిన్నకిట్టాలపాడు, మాళువ, రామ కృష్ణాపురం, కిడిమి గ్రామాల్లో రూ 1.86 కోట్లతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్‌ విలేజ్‌ హెల్త్‌ క్లినిక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గొర్రిబంద, రామకృష్ణా పురం సచివాలయాల ఆవరణలో మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వం జవాబుదారీగా ఉండా లనే లక్ష్యంతో సీఎం వైఎస్‌ జగన్‌ పాలిస్తున్నారని తెలిపారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఏ ఒక్కరూ చేయలేని విధంగా గ్రామస్థా యిలో ప్రజలకు అవసరమైన అన్ని సేవలందించేం దుకు సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్‌ క్లినిక్‌లు నిర్మించామన్నారు. సోమవారం నర సన్నపేటలో జరిగిన సభలో నారా లోకేష్‌ తనపై విమర్శలు చేశారని అన్నారు. తండ్రి సీఎంగా ఉన్న ప్పుడు ఎమ్మెల్సీగా నామినేట్‌ చేస్తే లోకేష్‌కు మంత్రి పదవి వచ్చిందని, కానీ ఆయన ఎక్కడా గెలవలే దని గుర్తు చేశారు. తాను నరసన్నపేటలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పారు. తాను అవినీతి చేశానని ఏ టీడీపీ నాయకుడైనా నిరూపిం చగలరా అని సవాల్‌ చేశారు. ఆయనతో పాటు పోలాకి జెడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య, డీసీసీబీ చైర్మన్‌ కరిమి రాజేశ్వరరావు, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్‌, పార్టీ మండల కమిటీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వైస్‌ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, సాధు సతీష్‌, కొండాల బాబూ రావు, ఇప్పై షణ్ముఖరావు, కోరుకొండ శంకరబాబు, గోవిందరావు, గొర్రిబంద ఎంపీటీసీ పల్లి సావిత్రి, సారవకోట పీఏసీఎస్‌ చైర్మన్‌ గెల్లంకి వెంకటరావు, జలుమూరు ఏఎంసీ చైర్మన్‌ బొంగు కొండయ్య తది తరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు మోసపోయింది టీడీపీ హయాంలోనే

- మత్స్యకార సంఘ నాయకుడు లండ యర్రయ్య


మాట్లాడుతున్న లండ యర్రయ్య

పోలాకి: వైఎస్సార్‌ సీపీ హయాంలో మత్స్యకారు లకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందని, తాము మోసపోయింది టీడీపీ హయాంలోనే అని రాష్ట్ర నృ త్య అకాడమీ డైరెక్టర్‌, మత్స్యకార సంఘ నాయకు డు లండ యర్రయ్య అన్నారు. పోలాకి మండల పరి షత్‌ కార్యాలయంలో మంగళవారం మండల పరి షత్‌ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, మండ లపార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావులతో కలిసి విలే కరులతో మాట్లాడారు. నారా లోకేష్‌ నరసన్నపేట సభలో జగన్‌ ప్రభుత్వం మత్స్యకారులను పట్టించు కోలేదన్న వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. చంద్ర బాబునాయుడు నిరసనలకు సైతం తమను అను మతించలేదని, సమస్యలపై ఇంటికొస్తే తోలుతీస్తా మన్న సంగతి ఇంకా మత్స్యకారులమైన మేము మ ర్చిపోలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో మత్స్యకారుడైన సీదిరి అప్పలరాజుకు మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా గౌరవించిన జగన్‌కు, కేవలం ఓ టు బ్యాంక్‌గానే చూసిన టీడీపీకి ఉన్న తేడాను ప్రతి మత్స్యకారుడు గమనిస్తున్నారని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఫిషరీస్‌ అసిస్టెంట్‌ను నియమించి అక్కడే ‘ఫిష్‌ ఆంధ్రా’ పేరుతో మత్స్యసంపదను మార్కెట్‌ చేసే వినూత్న పథకం దేశానికే ఆదర్శం కా దా..? అని ప్రశ్నించారు. అలాగే సముద్రంలో వేట కు వెళ్లే బోట్లకు డీజిల్‌ రాయితీ, మత్స్యకార భరోసా తోపాటు అనేక సంక్షేమ పథకాల్లో నేరుగా మత్స్యకా రులు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. ధర్మాన కృ ష్ణదాస్‌, సీదిరి అప్పలరాజు నాయకత్వంలో జిల్లాలోని మత్స్యకారులంతా మళ్లీ జగన్‌ నాయక త్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.

నేడు కేవీకేలో సమావేశం

ఆమదాలవలస రూరల్‌: పట్టణంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో 42వ శాస్త్రీయ సలహా మండలి సమావే శాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కో ఆర్డి నేటర్‌ డాక్టర్‌ కె.భాగ్యలక్ష్మి మంగళవారం ఓ ప్రకట నలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం విస్తరణ ఉప సంచాలకులు డాక్టర్‌ ముకుందరావు, పీవీకే జగన్నాథరావు హాజ రవుతారని తెలిపారు. 2024–25 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు.

విద్యార్థులు లక్ష్యాలతో ముందుకు సాగాలి: వీసీ


మాట్లాడుతున్న వైస్‌ చాన్స్‌లర్‌ ప్రొఫెసర్‌ కేఆర్‌ రజిని

ఎచ్చెర్ల క్యాంపస్‌: విద్యార్థులు లక్ష్యాలతో ముందుకు సాగాలని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విశ్వవిద్యాల యం వైస్‌ చాన్స్‌లర్‌ ప్రొఫెసర్‌ కేఆర్‌ రజిని అన్నారు. వర్సిటీలోని కామర్స్‌ అండ్‌ మేనేజ్‌ మెంట్‌ విభాగం ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులు ఫ్రెషర్స్‌ డే వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ వేడు కల్లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాల యంలో విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి కల్పనలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు సాధించాలని అన్నారు. సమయ పాలన, క్రమశిక్షణ రెండూ విద్యార్థులకు అవసరమని వివరించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేం దుకు నిరంతరం నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టిపె ట్టాలని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్‌ ప్రొఫె సర్‌ బిడ్డిక అడ్డయ్య, హానరీ ప్రొఫెసర్‌ తమ్మినేని కామరాజు, కోర్సు కోఆర్డినేటర్‌ డాక్టర్‌ నీలం సం తోష్‌ రంగనాథ్‌ పాల్గొన్నారు.

కమ్మసిగడాం జాతర ఏర్పాట్ల పరిశీలన


కమ్మసిగడాం జాతర ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న సీఐ రామచంద్రరావు

రణస్థలం: ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న కమ్మసిగడాం మహాలక్ష్మి తల్లి జాతర ఏర్పాట్లను జేఆర్‌ పురం సీఐ జి.రామచంద్ర రావు, ఎస్‌ఐ కె.గోవిందరావు మంగళవారం పరిశీ లించారు. ట్రాఫిక్‌ సమస్య, వాహనాల రాకపోకలు, పార్కింగ్‌ వంటి రూట్‌ మ్యాప్‌ను సమీక్షించారు. రణస్థలం నుంచి వచ్చే వాహనాలను యాగాటిపా లెం వద్ద, అలాగే చీపురుపల్లి వైపు వాహనాలకు వెల్పురాయి కూడలి వద్ద, రామతీర్థాలు వైపు వాహ నాలకు పున్నానపాలెం కూడలి వద్ద పార్కింగ్‌కు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నడుకుదిటి ఈశ్వరరావు, కమిటీ ఉపాధ్యక్షుడు వెలిచేటి రామకృ ష్ణ, సభ్యులు రాజా రవీంద్ర, తేజ, రాజశేఖర్‌, మన్నె లక్ష్మీ ప్రసాద్‌, రాయుడు, మౌళి, గురాల ప్రసాద్‌ తదితరులు ఉన్నారు.

ముక్తికాంత్‌ మిశ్రాకు డాక్టరేట్‌


డాక్టరేట్‌ అందుకున్న ముక్తికాంత్‌ మిశ్రా(మధ్యలో ఉన్నవారు)

పర్లాకిమిడి: స్థానిక సెంచూరియన్‌ వర్సిటీ చైర్మన్‌ డాక్టర్‌ ముక్తికాంత మిశ్రాకు ఆస్ట్రేలియాకు చెందిన డైకిన్‌ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ ప్రదానం చేసింది. గత పదిహేనే ళ్లుగా సెంచూరియన్‌ వర్సిటీ ఆస్ట్రే లియాలో ఉన్నటువంటి డైకిన్‌ వర్సిటీతో వివిధ కోర్సుల్లో భాగ స్వామిగా ఉంది. దీనిలో భాగంగా సెంచూరియన్‌ వర్సిటీలో ఉన్నత విద్య, స్కిల్‌ డవలప్‌మెంట్‌, సామాజిక అంశాలైన గ్రామ్‌తరంగ్‌ వంటివి దూరదృష్టితో అభివృద్ధి చేసిన చైర్మన్‌ డాక్టర్‌ ముక్తికాంత మిశ్రాకు డాక్టరేట్‌ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిం దన్నారు. ఆయనకు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య డి.ఎన్‌.రావు, వీసీ డాక్టర్‌ సుప్రియా పట్నాయక్‌, డీన్‌ డా.అనితా పాత్రో, డాక్టర్‌ దేవేందర్‌ రెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.


అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు


శ్రీకాకుళం పాతబస్టాండ్‌: అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ మార్గదర్శ కాల మేరకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని కలెక్టర్‌ డాక్టర్‌ మనజీర్‌ జిలానీ సమూన్‌ అన్నారు. జర్నలిస్ట్‌ హౌసింగ్‌ స్కీమ్‌ జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్‌ సమావేశ మందిరంలో నిర్వహించారు. కలెక్టర్‌ అధ్యక్షతన జరిగిన సమావే శంలో డీఆర్‌ఓ ఎం.గణపతి రావు, ఆర్డీఓ సీహెచ్‌ రం గయ్య తదితరులు పాల్గొన్నారు. జీఎంఎంఎస్‌ నం బర్‌ 535లో ఉన్న అన్ని నిబంధనలకు పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్‌ సైట్స్‌ ఇవ్వడా నికి చర్యలు తీసుకుంటామన్నారు. ఐదేళ్ల అక్రిడేషన్‌ అనుభవం కలిగిన వారిని కమిషనర్‌, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుంద న్నారు. ప్రాథమిక వెరిఫికేషన్‌ జరిగి జిల్లాకు 326 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తులను ఆర్డీఓ/సబ్‌ కలెక్టర్లకు పంపించి పరిశీ లన చేయిస్తున్నామని తెలిపారు. అనంతరం అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. ఈ మేరకు స్థలాన్ని సేకరించాలని ఆర్డీవోలకు ఆదేశించారు. సమావేశంలో జూమ్‌ ద్వారా టెక్కలి సబ్‌ కలెక్టర్‌ నూరుల్‌ కమర్‌, పలాస ఆర్డీఓ కార్యాలయ ప్రతినిధి, తదితరులు హాజర య్యారు.


ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలకు షెడ్యూల్‌ వెల్లడి


శ్రీకాకుళం న్యూకాలనీ: ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం–2009 ప్రకారం 2024–25 విద్యా సం వత్సరానికిగాను జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠ శాలల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలు పొందేం దుకు ప్రభుత్వం షెడ్యూల్‌ వెల్లడించిందని డీఈఓ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. 25 శాతం సీట్లను అన్ని ప్రైవేటు పాఠశాలలు కేటాయించాల్సిందేనని పేర్కొన్నారు. ఈ షెడ్యూల్‌ ప్రకారం వెబ్‌ పోర్టల్‌లో ఈనెల 13 నుంచి 20 వరకు నమోదు చేసుకోవా లని, అలాగే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14 వరకు, మొదటి జాబితా ఎంపిక ప్రక్రియను మార్చి 20 నుంచి 22 వరకు చేసి ఏప్రిల్‌ 1న ఎంపికైన వారి జాబితా వెల్లడిస్తామన్నారు. రెం డో జాబితాను ఏప్రిల్‌ 15న వెల్లడిస్తామని చెప్పారు. వివరాలకు సీఎస్‌ఈ.ఏపీ.జీవోవి.ఇన్‌ అనే వెబ్‌పోర్ట ల్‌ను పరిశీలించాలని సూచించారు.

సత్తాచాటిన సెంచూరియన్‌ విద్యార్థులు


శ్రీనివాస పండా


తనీష్‌ పాత్రో


రాహుల్‌ గాడో


అట్టాల జాహ్నవి


సమాంతర్‌ మైత్రా

పర్లాకిమిడి: జాయింట్‌ ఇంజినీరింగ్‌ ఎంట్రన్స్‌–2024 మెయిన్స్‌ ఫలితాల్లో సెంచూరియన్‌ పబ్లిక్‌ స్కూల్‌ విద్యార్థులు ఎనిమిది మంది ఉత్తమ ర్యాంకులు సాధిం చినట్లు ప్రిన్సిపాల్‌ సునీతా పాణిగ్రాహి తెలియజే శారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో ప్లస్‌ టూ విద్యార్థులు శ్రీనివాస పండా 96.4 శాతం సాధించగా, తనీషా పాత్రో 92.5 శాతం, రాహుల్‌ గాడో 92.2 శాతం, సమాంతర్‌ మైత్రా 87.5 శాతం, అట్టాల జాహ్నవి 85.4 శాతం, కె.రాజేంద్ర 78.9 శాతం సాధించారు. వీరిలో శ్రీనివాస పండా సెంచూరి యన్‌ పబ్లిక్‌ స్కూల్‌ అధ్యాపకుడు రబినారాయణ పండా కుమారుడు. విద్యార్థులకు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య డి.ఎన్‌.రావు, ప్రిన్సిపాల్‌ సునీతా పాణిగ్రాహి, ప్రాంతీయ సంచాలకులు సంబిత్‌ పాత్రో తదిత రులు అభినందనలు తెలిపారు.